## స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగస్వాములు కావాలి...

### మున్సిపల్ కమిషనర్ టీ మోహన్



మెట్ పల్లి మార్చి 13 (వుదయం ప్రతినిధి) మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ కారణంగా గురువారం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ 13వ వార్డును సందర్శించారు ఈ సందర్భంగా భారత్ కాన్వెంట్ హై స్కూల్ లో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్యం స్వచ్ఛత కోసం సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు క్షేత్ర స్థాయిలో ఏమైనా ఉంటే పరిష్కరిస్తున్నామని పురపాలిక ద్వారా సేవపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు స్వచ్ఛ సర్వేక్షన్ 2024 సర్వే ప్రారంభమైందని ప్రజలందరూ మెట్ పల్లి మున్సిపాలిటీ చేసే పారిశుధ్య పనుల ఫీడ్ బ్యాక్ ఇవ్వాలన్నారు ఈకార్యక్రమంలో ఇన్‌చార్జ్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ ప్రిన్సిపాల్ మహర్షి శానిటేషన్ జవాన్లు అశోక్ వి నరేష్ నర్సయ్య స్టూడెంట్స్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పోషించని కొడుకులపై ఆర్డీవోకు తల్లిదండ్రుల ఫిర్యాదు...



జగిత్యాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) పోషించక వేధింపులకు గురి చేస్తున్న ఇద్దరు కొడుకులపై మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన నిమ్మ నర్సయ్య (75) నిమ్మ భూమక్క (73) అనే వృద్ధ తల్లిదండ్రులు గురువారం జగిత్యాల డివిజన్ ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేశారు అనంతరం సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను కలిసి తన గోడు వెళ్ళబోనుకున్నాడు ఈసందర్భంగా ఆ తల్లిదండ్రుల వెంట సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వెళ్ళగా ఆయన సాయంతో ఆర్డీవో కు తమ గోడు వినిపిస్తూ విలపించారు తమకు ఇద్దరు కొడుకులని పెద్ద కొడుకు మాద రాజరెడ్డి చిన్న కొడుకు నిమ్మ వెంకటేష్ లకు చెరి 2 ఎకరాల 12 గుంటల భూములు పంచి ఇచ్చానని అంతే కాక చెరి ఒక ఇల్లు కట్టించానని తల్లిదండ్రులమయిన మాకు మాత్రం వారి నివాసాల్లో చోటివ్వలేదని చిన్న కొడుకు ఇంటి ముందున్న చిన్న గది లో ఉంటున్న తమకు ఇద్దరు కొడుకులు తిండి పెట్టడం లేదని చక్కెర బీపీ వ్యాధులతో బాధలు పడుతున్నామన్నారు మా పేరిట ఉంచుకున్న 26 గుంటల భూమిని మేము సాగు చేసుకోనీయకుండా ఇద్దరు కొడుకులు అడ్డుకోవడమే కాకుండా మాకు గ్రామ పెద్ద మనుషుల ముందు ఇద్దరు కొడుకులు కలిసి ఏడాదికి 50వేలు రూపాయలు పోషణ వైద్య ఖర్చుల కింద ఇస్తామని ఒప్పందం కాగా డబ్బులు ఇవ్వాలని అడిగితే తీవ్రంగా మా భార్యాభర్తలను కొడుతున్నారని మా పేరిట ఉన్న భూమిని సైతం సాగు చేసుకొనకుండ ఇద్దరు కొడుకులు అడ్డుపడుతున్న పరిస్థితి లో అనారోగ్యంతో బాధలు పడుతున్న తాము పోషణ వైద్య ఖర్చుల కోసం పలు ఇబ్బందులు పడుతున్నామని మా ఇద్దరు కొడుకుల నుంచి చెరి 25 వేల రూపాయలు ఇప్పించాలని మా పేరిట ఉన్న 26 గుంటల భూమిని మేమే సాగు చేసుకునేలా మా ఇద్దరు కొడుకులపై చట్టపర చర్యలు తీసుకోవాలని వేడుకొన్నారు ఆర్డీవో వెంటనే స్పందించి కనికరం లేని ఆ ఇద్దరు కొడుకులపై వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి) సెక్షన్ 4(1) సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదుకు వారికి నోటీసులు జారీకి ఆదేశించారు వయో వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవన్నారు ఆ తల్లిదండ్రుల వెంట వెంట సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు జిల్లా కాన్సిలియేషన్ అధికారి హరి అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఆ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

## పోషించని కొడుకులపై ఆర్డీవోకు తల్లిదండ్రుల ఫిర్యాదు...

జగిత్యాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) పోషించక వేధింపులకు గురి చేస్తున్న ఇద్దరు కొడుకులపై మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన నిమ్మ నర్సయ్య (75) నిమ్మ భూమక్క (73) అనే వృద్ధ తల్లిదండ్రులు గురువారం జగిత్యాల డివిజన్ ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేశారు అనంతరం సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను కలిసి తన గోడు వెళ్ళబోసుకున్నాడు ఈసందర్భంగా ఆ తల్లిదండ్రుల వెంట సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వెళ్ళగా ఆయన సాయంతో ఆర్డీవో కు తమ గోడు వినిపిస్తూ విలపించారు తమకు ఇద్దరు కొడుకులని పెద్ద కొడుకు మాద రాజరెడ్డి చిన్న కొడుకు నిమ్మ వెంకటేష్ లకు చెరి 2 ఎకరాల 12 గుంటల భూములు పంచి ఇచ్చానని అంతే కాక చెరి ఒక ఇల్లు కట్టించానని తల్లిదండ్రులమయిన మాకు మాత్రం వారి నివాసాల్లో చోటివ్వలేదని చిన్న కొడుకు ఇంటి ముందున్న చిన్న గది లో ఉంటున్న తమకు ఇద్దరు కొడుకులు తిండి పెట్టడం లేదని చక్కెర బీపీ వ్యాధులతో బాధలు పడుతున్నామన్నారు మా పేరిట ఉంచుకున్న 26 గుంటల భూమిని మేము సాగు చేసుకోనీయకుండా ఇద్దరు కొడుకులు అడ్డుకోవడమే కాకుండా మాకు గ్రామ పెద్ద మనుషుల ముందు ఇద్దరు కొడుకులు కలిసి ఏడాదికి 50వేలు రూపాయలు పోషణ వైద్య ఖర్చుల కింద ఇస్తామని ఒప్పందం కాగా డబ్బులు ఇవ్వాలని అడిగితే తీవ్రంగా మా భార్యాభర్తలను కొడుతున్నారని మా పేరిట ఉన్న భూమిని సైతం సాగు చేసుకొనకుండ ఇద్దరు కొడుకులు అడ్డుపడుతున్న పరిస్థితి లో అనారోగ్యంతో బాధలు పడుతున్న తాము పోషణ వైద్య ఖర్చుల కోసం పలు ఇబ్బందులు పడుతున్నామని మా ఇద్దరు కొడుకుల నుంచి చెరి 25 వేల రూపాయలు ఇప్పించాలని మా పేరిట ఉన్న 26 గుంటల భూమిని మేమే సాగు చేసుకునేలా మా ఇద్దరు కొడుకులపై చట్టపర చర్యలు తీసుకోవాలని వేడుకొన్నారు ఆర్డీవో వెంటనే స్పందించి కనికరం లేని ఆ ఇద్దరు కొడుకులపై వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి) సెక్షన్ 4(1) సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదుకు వారికి నోటీసులు జారీకి ఆదేశించారు వయో వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవన్నారు ఆ తల్లిదండ్రుల వెంట వెంట సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు జిల్లా కాన్సిలియేషన్ అధికారి హరి అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఆ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు





## ప్రపంచ కిడ్నీ దినోత్సవం వేడుకలు...



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవ వేడుకలను నిర్వహించారు
ఏరియా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీత ఆధ్వర్యంలో డయాలసిస్ రోగులచే కేక్ కట్ చేయించి వారికి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం కిడ్నీ సంరక్షణ గురించి రోగులకు అవగాహన కల్పించారు ఈకార్యక్రమంలో వైద్యులు వినోద్ కుమార్ శ్రీనివాస్ గంగాధర్ ఆరోగ్య మిత్ర కర్నె శ్రీనివాస్ డయాలసిస్ ఇంచార్జ్ రామకృష్ణ టెక్నీషియన్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## హెూలీ పండుగను ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలి...

### జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

### ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు... మహిళల పట్ల మర్యాదగా ఉండాలి...



జగిత్యాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) హెూలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో హెూలీ వేడుకలు జరుపుకోవాలని సూచించారు ముఖ్యంగా యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులకు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు హెూలీ రోజున పోలీస్ సిబ్బంది ముమ్మరంగా పెట్రోలింగ్ డ్రంక్ అండ్ టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుందన్నారు హెూలీ వేడుకలు ముగిసిన తరువాత స్నానాల కోసం అదిక నీటి ప్రవాహం లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని సూచించారు పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం గొడవలు పడినా అసత్య ప్రచారం చేసినా ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మహిళలను వేదింపులకు గురి చేసిన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం వేముల కుర్తి గ్రామ శక్తి కేంద్ర ఇన్చార్జ్ కోటగిరి వెంకటస్వామి తల్లి గత కొద్ది రోజుల క్రితం మరణించడంతో గురువారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ పరామర్శలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు ప్యాడ్ల పంపిణీ



మెట్ పల్లి మార్చి 13 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ బాలికల ప్రాథమిక పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు ఫ్యాడ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులకు పెన్నులు ఫ్యాడ్లు క్లబ్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే ఇతరత్న సేవలో లయన్స్ క్లబ్ ముందుంటుందన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ సెక్రటరీ గుండా రమేష్ కోశాధికారి నాంపల్లి వేణుగోపాల్ రఘుపతిరావు మహాజన్ శివకుమార్ ఇల్లెందుర వెంకటేశ్వర్లు మగ్రి భాస్కర్ వేల్మల శ్రీనివాసరావు చర్లపల్లి అరుణ్ దీప్ గౌడ్ రౌండర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఏకాగ్రతతో ఇష్టపడి చదవాలి...

### ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు...

### ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకటరాజం



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) విద్యార్థినీ విద్యార్థులు ఏకాగ్రతతో ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకటరాజం విద్యార్థులకు సూచించారు కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జోగన్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ నేతృత్వంలో గురువారం ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పెన్సిళ్లు అందజేశారు అనంతరం సైదు గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించాలని ప్రశాంతంగా చదివి పరీక్షలు రాయాలని మండల స్థాయిలో మంచి ఉత్తీర్ణత శాతం సాధించి అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులలో ప్రేరణ కలగజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకటరాజం మాట్లాడుతూ జీవితంలో గొప్పగా ఎదిగిన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు ఈసంవత్సరం జోగన్ పల్లి పదవ తరగతి విద్యార్థులకు 100 శాతం ర్యాంకు తీసుకురావడానికి ప్రయత్నిస్తామని అంబటి వెంకట్రాజం పేర్కొన్నారు ప్రధానోపాధ్యాయులు వెంకట్రాజం గతంలో పనిచేసిన పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తమ కుటుంబ సభ్యుల కంటే ఎక్కువ కేర్ తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థిని లోపాలు గమనించి అందరిని ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి చోట 100 శాతం రిజల్ట్ రావడానికి తీవ్రంగా కృషిచేస్తున్న వెంకట్రాజం ను పలువురు అభినందిస్తున్నారు

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో విద్యార్థులు చేసిన అద్భుత నృత్య ప్రదర్శనలు చేసిన వారికి కూడా పరీక్ష ప్యాడ్స్ పెన్నులు ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు ఈకార్యక్రమంలో ఎడుమల భూమారెడ్డి పోతవేణి రాజశేఖర్ ముత్యపు రాజశేఖర్ కనికరపు రాజేశం పాఠశాల ఉపాధ్యాయలు కామిని లక్ష్మణ్ మహమ్మద్ పసియోద్దీన్ తునికి వెంకట సుదీర్ సిహెచ్ యుగధర్ రాజ్ బక్కశెట్టి తిరుపతి అక్క జ్యోతి లక్ష్మి పాలకుర్తి రామ్ నరేష్ పాల్గొన్నారు

## ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ప్రారంభం...

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) సురభి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం కోరుట్ల పట్టణ అయ్యప్ప గుట్ట బస్టాండ్ ఎదురుగా ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తో పాటు 5వ వార్డు ప్రజలు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మొల్లమాంబ జయంతి వేడుకలు



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శాలివాహన యువజన సంఘం ఆధ్వర్యంలో తొలి తెలుగు కవిత్రి కుమ్మరి మొల్ల మాంబ జయంతి వేడుకలను గురువారం శారివాహన సంఘ భవనంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పట్టణ శాలివాహన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కన్న కూతురు (మైనర్ బాలిక) తో అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడు...

**3 సంవత్సరాల జైలు శిక్ష 5 వేల రూపాయల జరిమానా.**

జగిత్యాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన నిందితుడు మేకల స్వామి (36) అనే వ్యక్తి కన్న కూతురు (మైనర్ బాలిక) తో అసభ్య కరంగా ప్రవర్తించిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ యం చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్ష్యులను ప్రవేశపెట్టగా సాక్ష్యులను విచారించిన న్యాయమూర్తి నీలిమ ఈ రోజున నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష 5 వేల జరిమాన విదిస్తూ తీర్పునిచ్చారు పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటంలో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ చిరంజీవి సియంయస్ సుబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ సిఎంఎస్ కానిస్టేబుల్స్ శ్రీధర్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు

## అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ దేవాలయ 21వ వార్షికోత్సవం సందర్భంగా గౌడ సంఘం సభ్యుల పిలుపుమేరకు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ కోరుట్ల నియోజకవర్గం నాయకులు సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సమ్మర్ యాక్షన్ ప్లాన్..



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా గురువారం కోరుట్ల మండలం మాదాపూర్ ఎస్ఎస్ 3/100 కేవీఏ ట్రాన్స్ఫార్మర్ కు అదనపు ట్రాన్స్ఫార్మర్ 100 కేవీఏ బిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్పల్లి డి ఈ గంగారం రైతులకు విద్యుత్ వినియోగంలో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కెపాసిటర్ల వినియోగంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఏ డి ఈ ఆంజనేయరావు ఏఈ శ్రీనివాస్ విద్యుత్ సిబ్బంది గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## 14 కోట్లతో 14 లక్షలు లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం నూకపల్లి సరస్వతి గుట్ట పైన డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల కోసం 14 కోట్లతో నిర్మించిన 14 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ పైప్ లైన్ నిర్మాణ పనులను పరిశీలించిన గురువారం జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతితో కలిసి సందర్శించిన జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 500 ఇండ్ల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 4500 డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు సరస్వతి గుట్ట పైన 14 లక్షల లీటర్ల ట్యాంక్ మిషన్ భగీరథ పాత వాటర్ ట్యాంక్ ల ద్వారా లబ్ధి చేకూరనుందని అతి త్వరలో లబ్ధిదారులు వారికి కేటాయించిన ఇండ్ల లో నివాసం ఉండే విధంగా మౌలిక సదుపాయాల చర్యలు తీసుకున్నామన్నారు 14 కోట్ల తో 14 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి అయిందని వాటర్ కూడా నింపడం జరిగిందన్నారు గతంలో మిషన్ భగీరథ ద్వారా 1 లక్ష లీటర్ ల ట్యాంక్ నిర్మాణం పూర్తి చేశాం 5 లక్షల లీటర్లు టీఆర్ నగర్ లో ఏర్పాటు చేశాం ప్రతి ఇంటికి దాదాపు 1000 లీటర్ ల త్రాగు నీరు త్వరలోనే వాటర్ క్లోరినేషన్ చేసి తాగు నీరు పంపిణీ చేస్తామన్నారు డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంతో 5 వేల కుటుంబాలకు ఉపయోగం చేకూరిందని 500 ఇందిరమ్మ ఇండ్ల కు కూడా నీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు నిరుపేదలకు 200 యూనిట్ల కరెంటు ఉచితం 1కే వి కనెక్షన్ ను లబ్ధిదారులు 1700 రూపాయలతో తీసుకోవాలని ఇండ్లు పొందిన లబ్ధిదారులు వారంలో రావడానికి సిద్ధంగా ఉండాలన్నారు పరిశుభ్రత పచ్చదనం పొదుపు గా నీరు వాడడం స్థానిక ప్రజల భాధ్యత అన్నారు మిగిలిన 770 ఇండ్లకు త్వరలో లబ్ధిదారుల ఎంపిక చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దామోదర్ రావు కమిషనర్ చిరంజీవి డిఈ జలంధర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ క్యాధసు నవీన్ నాయకులు భిక్షపతి అరిఫ్ మున్సిపల్ అధికారులు శేఖర్ సతీష్ శరన్ అనిల్ గజెంధర్ ఉదయ్ వార్డు ఆఫీసర్ లు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రజలందరికీ హెూళీ పండుగ శుభాకాంక్షలు

**నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు తెలుగు వీరన్న**



అలంపూర్ మార్చి 13 (వుదయం ప్రతినిధి) :జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలందరికీ నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు తెలుగు వీరన్న హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా పండుగ జరుపుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని అయన విజ్ఞప్తి చేశారు.

## వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు

లక్షెట్టిపేట, మార్చి 13 (వుదయం ప్రతినిధి) ఓ మహిళాపై అసభ్యకరంగా ప్రవర్తించినందుకు లక్షెట్టిపేట పట్టణానికి చెందిన బొప్పు సతీష్ అనే వ్యక్తి పై అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై సతీష్ గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 11వ తేదీన ఒంటరిగా ఉన్న మహిళ ఇంట్లోకి వెళ్లి ఆ మహిళా పట్ల అసభ్యంగా ప్రవర్తించడం జరిగిందన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితునిపై ఎస్సీ, ఎస్టీ తోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## ప్రమాదపుటంచుల్లో భూగోళంలో మానవజాతి



హైదరాబాద్ మార్చి 13 (వుదయం ప్రతినిధి ) : ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి ప్రపంచ పర్యావరణ సంస్థ ఉపాధ్యక్షులు కార్యక్రమ నిర్వహకులు మిట్టపల్లి రామకృష్ణ, మరియు ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు మాచునూరి రామకృష్ణ ఆధ్వర్యంలో హెచ్ ఎండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని కౌడిపల్లి మండలంలోని దేవులపల్లి గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాల రూములను ఇనుప గేట్లను ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రాంగణంలో విద్యార్థుల చేత పర్యావరణ ప్రతిజ్ఞ చేపించి వారితో మొక్కలు నాటించి ఈ సందర్భంగా జరిగిన సదస్సుల ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ పర్యావరణ నేత డాక్టర్ సిహెచ్ భద్ర మాట్లాడుతూ విద్యార్థుల్లోకానికి ప్రపంచానికి చాటి చెప్పాలన్న ఏకైక లక్ష్యంతో ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం పని చేస్తూ ఉందన్నారు. ప్రకృతిని సంరక్షించుకోవాలి అని పిలుపునిచ్చారు.ప్రపంచ పర్యావరణ సంస్థ కోశాధికారి భారత ప్రభుత్వ ఆహార పంపిణీ సలహాలు ఎండి రిజ్వాన్ గారు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం మీద విద్యార్థి లోకం గళం విప్పాలి భవిష్యత్తు తరాలకి మంచి ఆహారాన్ని మంచి ఆరోగ్యాన్ని విద్యను అందించాలంటే పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడే సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా హెచ్ ఎండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సంస్థ ప్రతినిధులు........ హరీష్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వివిధ పాఠశాలల్లో వివిధ కళాశాలలో వివిధ గ్రామాలలో సి ఎస్ ఆర్ నిధులతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ముఖ్యంగా దేవులపల్లి గ్రామంలో ఉన్న పాఠశాలకు అదనపు తరగతి గదులను నాలుగు నిర్మించాం కానీ వాటి అన్నిటికీ భిన్నంగా ప్రపంచ పర్యావరణ సంస్థ కేవలం ఒక్కరోజు కార్యక్రమం నిర్వహించడం ప్రతిరోజు ప్రతి విద్యార్థికి పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడం చాలా గొప్ప కార్యక్రమంగా మా సంస్థ భావిస్తుంది. అన్ని కార్యక్రమాలకు మా వంతు తోడ్పాటు ఎప్పటికీ ఉంటుందని ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని తెలియచేయడం జరిగింది.ముఖ్యంగా విద్యార్థులు రేపటి భవిష్యత్తు తరాలు గాలిని కొనుక్కునే దయనీయమైన దుస్థితి ఏర్పడవచ్చునని తెలుసుకొని మొక్కలు నాటి అన్ని రకాల కాలుష్యాలను ఓజోన్ లేయర్ పొరను సంరక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల ఒకరి మీదే ఉంది. ఈ సందర్భంగా సభ అధ్యక్షుడు మిట్టపల్లి రామకృష్ణ గారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో ఉన్న ఆనందం ఉన్నతృప్తి ప్రపంచంలో మరి ఎక్కడ దొరకదు అన్నారు.ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ చల్లూరి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ ఈచ్ వన్ టీచ్ వన్ ప్లాంట్ వన్ కార్యక్రమాన్ని 12 సంవత్సరాల క్రితం ప్రారంభించడం జరిగిందన్నారు నేడు ఢిల్లీ మహానగరం ప్రపంచంలోనే అత్యంత కాలుష్యభరితమైన నగరంగా ఉండడం భారత పౌరులమైన మనందరికీ ఎంతో బాధాకరమైనది. ప్రపంచ పర్యావరణ సంస్థ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ. మాచునూరి మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం భూతం నుంచి జీవజాతిని మానవజాతిని సంరక్షించుకోకపోతే మన జీవితాన్ని ప్రతిరోజు కూడా మనం డబ్బులు ఇచ్చి జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఇప్పటికి అనేక రకాల కార్పొరేట్ హాస్పిటల్స్ విచ్చలవిడిగా మందుల మాఫియా దేశంలో పెరిగి పోతుంది అన్ని దేశాలు అన్ని ప్రాంతాలు ప్రజలందరూ కలిసికట్టుగా ఈ కాలుష్య భూతం నుంచి ఎవరికి వారు స్వచ్ఛందంగా కాపాడుకుంటూ ప్రకృతిని సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి గారు మరియు పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు కార్యక్రమం లో పాల్గొన్నారు.

## చర్లపల్లి ఆనంద్ గౌడ్ సన్మానించిన గౌడ్ నేతలు...



మెట్ పల్లి మార్చి 13 (వుదయం విలేఖరి) మెట్పల్లి గీత పారిశ్రామిక సంఘం సర్వాయి పాపన్న సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గీతా పారేశ్రామిక సంఘం అధ్యక్షులు పూదారి సుధాకర్ గౌడ్ సర్వాయి పాపన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామా గౌడ్ అధ్యక్షతన ఇటీవల మెట్పల్లి అసిస్టెంట్ స్టేషన్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన చర్లవల్లి ఆనంద్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పూదరి సుధాకర్ గౌడ్, సర్వాయి పాపన్న సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామారావు జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ చేపూరి శ్రీనివాస్ నాయిని శ్రీనివాస్ గౌడ్ సొసైటీ అధ్యక్షులు చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్, జంగుల మారుతి గౌడ్ పూదరి శ్యామ్ గౌడ్ ఇబ్రహీంపట్నం అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్ ముంజ సత్యనారాయణ మాదాస్తు శంకర్ వన్నెల శ్రీనివాస్ పున్నం శ్రీనివాస్ ఎనిగందుల శ్రీనివాస్ గౌడ్ మాదాస్తు రాజు సుద్దాల వెంకటేష్ తదితను పాల్గొన్నారు

## కళ్యాణ మహెూత్సవ వేడుకలలో పాల్గొన్న సండ్ర





వేంసూరు మార్చ్ 13 (వుదయం ప్రతి నిధి) :వేంసూర్ మండలం కందుకూరు గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కళ్యాణ మహెూత్సవ వేడుకలలో భాగంగా దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమం పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్న మాజీఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆలయానికి విచ్చేసిన సండ్ర వెంకట వీరయ్య గారిని ఆలయ కార్య నిర్వాణాధికారి వెంకట్రావు గారు సండ్ర గారిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదనంతరం దేవాలయ ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితోపాటు దాసరి ప్రభాకర్ రెడ్డి,పాల వెంకటరెడ్డి , కనగాల వెంకట్రావు, కూసంపూడి మహేష్ ,గొర్ల ప్రభాకర్ రెడ్డి , పగుట్ల వెంకటేశ్వరరావు,మందపాటి వెంకటరెడ్డి ,రాయల సత్యనారాయణ, దొడ్డ వెంకట కృష్ణారెడ్డి ,మందపాటి మహేశ్వర్ రెడ్డి ,ఎర్ర రమేష్ ,మద్ది రెడ్డి పుల్లారెడ్డి ,సోమిరెడ్డి ,జుబ్బూరు నాగరాజు, ఊరు ఇస్సాకు , మురళీ,కొండయ్య ,రాము ,మహేష్ శ్రీను, చాంద్ పాషా ,వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వినుకొండ వెంకటేశ్వరరావు,తదితరులున్నారు

## పత్రికా విలేఖరి ముసుగులో మహిళపై అఘాయిత్యం చేసిన కామాంధుడిని కఠినంగా శిక్షించాలి.

**లిఎమ్మార్పీఎఫ్ దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్.**



చెన్నరావుపేట మార్చ్. 13. ( వుదయం న్యూస్ ప్రతినిధి ) :వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లో సాక్షి దినపత్రిక విలేఖరి మరియు ఓ గ్రామంలో నీ చర్చిలో ఫాదర్ గా పనిచేస్తున్న ఆకుల అశోక్ పాత మగ్గంపురం గ్రామంలోని ఓ ఓ వితంతు పై హత్యాచారం చేసిన సంఘటన తనను ఎంతగానో బాధించిందని దుగ్గొండి మండలం ఎంఆర్పిఎఫ్ మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భర్త చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మహిళపై విలేకరి ముసుకు వేసుకొని సమాజంలోని మంచి చెడులను వ్రాయాల్సిన ఓ విలేఖరి ఇలాంటి దుర్మార్గాలకు దిగడం సభ్య సమాజం మరియు పత్రికలు, పాత్రికేయులు ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇలాంటి కామంతో కళ్ళు మూసుకున్న దుర్మార్గున్ని కఠినంగా శిక్షించి బాధిత మహిళలకు న్యాయం చేయాలని ఈ విషయంలో కొందరు అధికార పార్టీ నాయకులు అధికారులకు ఫోన్ చేసి అతన్ని కఠినంగా శిక్షించకుండా అడ్డుపడుతున్నారని ఆరోపణలు చెన్నారావుపేట మండలంలో సర్వత్ర వినిపిస్తున్నాయి. అలాంటి పార్టీ నాయకులకు ఒకే ఒక హెచ్చరిక నీతి తక్కువ వెధవలకు సపోర్ట్ చేస్తున్న నాయకులను ఇజ్జతి తక్కువ నాయకులు అని ఎన్నికల్లో తగిన బుద్ధులు చెప్తారని వెధవలకు సపోర్ట్ చేయకుండా నీతి నిజాయితీగా ఉన్న ప్రజలకు న్యాయం చేసేలా ఈ నాయకులు ప్రవర్తించాలని లేదంటే వారెవరో ప్రజలకు తెలుసు ఆ ప్రజల చేతనే వారి ఇంటి ముందు కూడా ధర్నా రాస్తారోకలు చేసేలా ఎమ్మార్పీఎఫ్ ముందుంటుందని అధికారులు కూడా అలాంటి నాయకుల మాటలు వినకుండా ఆ కామాంధునిపై కఠిన చర్యలు చేపట్టాలని గూడెపు అమరేందర్ కోరారు.

# ముందస్తు హెూలీ వేడుకలు.



మెట్ పల్లి మార్చి 13 (వుదయం విలేఖరి) మెట్ పల్లి శ్రీ సోమవంశీయ సహస్రార్జున క్షత్రియ పట్కరి సంఘం ఆధ్వర్యంలో గురువారం హెూలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంతో కుటుంబ సభ్యులతో హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దొండి వెంకటేశ్వర్ కార్యదర్శి కాందేశు విజయ్ కోశాధికారి గుజరాత్ విజయ్ దొండి చంద్రశేఖర్ షికారు రాజమోహన్ బారాడు శ్రీనివాస్ పోహార్ తుకారం తదితరులు సభ్యులు పాల్గొన్నారు మున్సిపల్ కార్యాలయంలో ముందస్తు హెూలీ వేడుకలు... మెట్పల్లి మున్సిపల్ కార్యాలయంలో గురువారం హెూలీ పండుగను పురస్కరించుకొని ముందస్తు హెూలీ వేడుకలను నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మున్సిపల్ కార్మికులతో కలిసి హెూలీ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు

## నీటి సమస్యలు లేకుండా చర్యలు

**ముధోల్ ఈఓ అన్వర్ అలీ**









ముధోల్, మార్చ్13 (వుదయం ప్రతినిధి) :వేసవి కాలంలో గ్రామంలో నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని గ్రామపంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ లో ఉన్న మురికి కాలువలు, వీధి దీపాలతో పాటు ముక్యంగా వేసవి కాలంలో దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ఉన్న ప్రజలకు నీటి సమస్యలు రాకుండా లీకేజీ, మరమ్మతులు చేయించారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కలకు సిబ్బంది నీళ్లు పట్టే పనులు, అదేవిధంగా శానిటేషన్ పనులు పరిశీలించారు.

## అయిలాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం...

**ఇరుజట్లకు శుభాకాంక్షలు తెలిపిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్**



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో ప్రారంభమైన ఏ పి ఎల్ ఐలాపూర్ ప్రీమియర్ లీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎస్ ఎన్ కే వారియర్స్ ఆర్ ఆర్ ఆర్ జట్లకు మధ్య జరుగుతున్న పోటీని తిలకించేందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పాల్గొని ఇరుజట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హెూదా నాయకులు కార్యకర్తలు పలువురు క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నిరుపేద ఇల్లు దగ్ధం...





శంకరపట్నం మార్చి 13 (వుదయం ప్రతినిది) : కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం పరిధిలోని లింగాపూర్ గ్రామంలో గురువారం ముద్ర కోళ్ల గోపి, భార్య స్వప్న, ల నిరుపేద కుటుంబానికి చెందిన ఇల్లు విద్యుత్ సర్క్యూట్తో దగ్ధం కావడంతో ఇంటిలోని వస్తువులన్నీ కాలి బూ డిదయ్యాయి. బాధితుల కథనం మేరకు వివరాల్లోకి వెళితే... లింగాపూర్ కు చెందిన ముద్ర కోళ్ల గోపి,ఆటో కిరాయికి నడుపుకుంటూ వాయిదా సామాన్లు, వ్యాపారం,భార్య స్వప్న గాజుల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు.ఈ క్రమంలో ఆయన కొద్ది రోజుల క్రితం భార్య స్వప్న మహిళా సంఘాల్లో డబ్బులు 10,15 లక్షల వరకు రూపాయలు వ్యాపారం కోసం అప్పుచేసి తీసుకువచ్చి ఇంట్లో పెట్టానని, బంగారు ఆభరణాలు 5 తులాలు, ఆటో నడిపిన,వచ్చిన డబ్బులు,వెండి, వస్తువులు ఫ్రిడ్జ్, కూలర్, బీరువా, వ్యాపారం చేసే గాజులు,ఇతర వస్తువులు,నగదు తీసుకొచ్చి ఇంట్లో భద్రపరిచాడు.గురువారం తను ఆటో కిరాయి కోసం, తన భార్య గాజుల వ్యాపారం కోసం ఇద్దరు పిల్లలు స్కూలుకు, వెళ్లిన తర్వాత ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్తోతో కరెంట్ బోర్డ్ వైర్లు మంటలు వ్యాపించి ఇల్లు మొత్తం దగ్ధమై కుప్పకూలిపోయినట్టు. విద్యుత్ షాక్ తో ఇంట్లో దగ్ధమైన బంగారం,వెండి, సామాగ్రి, వస్తువులతో మొత్తం ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయల వరకు నష్ట వాటిలోనట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.ఇంట్లో మంటలు చల్లారేగడంతో గ్రహించిన చుట్టుపక్కల వారు ఫోన్ ద్వారా హుజురాబాద్ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం. అందించి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది చేరుకునేసరికే చుట్టుపక్కల నివాసులు ఆ మంటలను ఆర్పినట్లు వారు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన గోపి,స్వప్న,వారు ఇద్దరు పిల్లలకు,ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందివ్వాలని.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షరాలు, గ్రామ మాజీ సర్పంచ్ అవ్వపద్మ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల కొమురయ్య, ధర్మారెడ్డి, దళిత నాయకులు, సమ్మయ్య, ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రైవేటు బస్సు ఢీకొనడంతో వృద్ధుడు మృతి...



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామానికి చెందిన మేగుల్ల ఎర్రన్న (70) రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో కోరుట్ల పట్టణానికి చెందిన ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం గా నడపడంతో ఢీ కొట్టింది దాంతో ఎర్రన్న కింద పడిపోయాడు అతని చేతి పైనుండి బస్సు వేగంగా వెళ్లడంతో తీవ్ర గాయం అయింది దాంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ కు తరలిస్తున్న క్రమంలో ఎర్రన మృతి చెందారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక సివిల్ హాస్పిటల్కు తరలించి కేసు నమోదు చేస్తే దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ తెలిపారు

# కామ దహనం...



మెట్ పల్లి మార్చి 13 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కామ దహన కార్యక్రమం మెట్పల్లి పట్టణ చావేడి వద్ద నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులు దేవనపల్లి రాజారాం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా కామధాన కార్యక్రమాన్ని పద్మశాలి కూడా బాంధవులు చావిడి వద్ద నిర్వహిస్తారని అదేవిధంగా నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు దేవనపల్లి రాజారాం ఉపాధ్యక్షులు శంకు ఆనంద్ అన్నం నాగరాజ్ గుంటుక గౌతమ్ ప్రధాన కార్యదర్శి భీమనాతి సత్యనారాయణ కోశాధికారి వేతు భాస్కర్ పద్మశాలి వార్డు సంఘాల అధ్యక్ష కార్యవర్గం పట్టణ పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రక్తదానం ప్రాణదానం...





కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని న్యూ లైఫ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆఫ్రీన్ (31) అత్యవసరంగా బి పాజిటివ్ మూడు యూనిట్ల రక్తం అవసరం అవ్వగా కోరుట్ల సేవాదళ్ అధ్యక్షులు ఉప్పల నాగరాజ్ కు విషయం తెలిపారు వెంటనే స్పందించిన నాగరాజు చిలివేరి మనోజ్ కు తోట మధుకు విషయం తెలుపగా వెంటనే స్పందించిన చిలువేరి మధు మనోజ్ లు తమ రక్తాన్ని దానం చేశారు ఇప్పటివరకు చిలువేరి మనోజ్ ఐదవ సారి తోట మధు మూడోసారి రక్తదానం చేశారు ఈ సందర్భంగా రక్తదానం చేసిన రక్తదాతలను ఆస్పత్రి వైద్యులు సిబ్బంది పలువురు అభినందించారు

## రాజా ఆర్టిస్ట్ రాజారాంకు నివాళి...



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన కొండ్లెపు రాజారాం (50) రాజా ఆర్ట్స్ ఇటీవల గుండెపోటుతో కన్నుమూశారు కళామతలిని నమ్ముకుని ఆర్టిస్ట్ గా ఎంతో సేవలందించారు తనకు భార్య అయిదుగురు కూతుర్లు ఉన్నారు కానీ అధైర్య పడకుండా జీవన గమ్యాన్ని కొనసాగించారు వారి కుటుంబానికి కోరుట్ల మెట్పల్లి ఆర్టిస్టులు తమ వంతు గా ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో సాయి ఆశీర్వాద్ అంజు బ్రదర్స్ ఆదాం బ్రదర్స్ వాసు స్వామి ప్రకాష్ శోభన్ కార్తీక్ భరత్ తదితర ఆర్టిస్టులు పాల్గొన్నారు

# పల్లె దవాఖాన నిర్మాణ పనుల స్థల పరిశీలన...

**అన్నదాన నిర్మాణానికి భూదానం చేసిన హనుమాన్ రెడ్డి...**
**గెలిపించిన ప్రజలకు అభివృద్ధితో రుణం తీర్చుకుంటా...**
**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**




జగిత్యాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం తక్కలపల్లి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా 20 లక్షలతో నిర్మించనున్న పల్లె దవాఖాన నిర్మాణ పనులకు స్థల పరిశీలన చేసి పల్లె దావఖాన నిర్మాణానికి భూమి దానం చేసిన హనుమాన్ రెడ్డి ని శాలువాతో సత్కరించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జగిత్యాల రూరల్ మండలం హనుమాజీపేట్ బాలపెల్లి గ్రామాల మధ్య 31 లక్షల 50 వేలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పల్లె దావకానాలు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరయ్యాయనీ జగిత్యాల జిల్లా నేడు మెడికల్ హబ్ గా మారిందన్నారు మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేయడానికి కృషి చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికి కృషి చేస్తానన్నారు రోడ్డు ప్రమాద బాధితులకు అవసరమైన క్రిటికల్ కేర్ యూనిట్ కూడా పూర్తి కావచ్చిందని గ్రామస్తులు పల్లె దావకాన ద్వారా టీకాలు వేసుకోవాలని కోరారు వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు వెల్దుర్తి గ్రామంలో పశువుల దావకాన అభివృద్ధికి 12 లక్షలు మంజూరు చేయడం జరిగిందని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా 320 పడకల ఆసుపత్రికి పూర్తి చేయడానికి నిధులు మంజూరయ్యాయని త్వరలో పూర్తి చేస్తామన్నారు జగిత్యాల నియోజకవర్గంలో రహదారి అభివృద్ధి పనులకు 104 కోట్ల వరకు నిధులు మంజూరయ్యాయని 38 కోట్లతో గ్రామీణ రహదారులు 15.5 కోట్లతో బీటీ రోడ్ల రెన్యువల్ 30 కోట్లతో ఈజీఎస్ రోడ్లు 10కోట్లతో ఎస్సీ సబ్ ప్లాన్ 10 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల సైతం మంజూరు కానున్నాయన్నారు 15.5 కోట్ల బీటీ రెన్యువల్ రోడ్లు మంజూరు అయ్యాయని అంతర్గాం నుండి తాటి పెల్లి వస్తాపూర్ నుండి కట్కాపూర్ లంబాడి తండా వయా రాజనగర్ చర్లపల్లి నుండి కండ్లపల్లి వయా పోరండ్ల వరకు జగిత్యాల అల్లిపూర్ వయా కండ్ల పల్లి రేచపల్లి నుండి కిం నాయక్ తండా చర్లపల్లి (బీర్ పూర్) హైదర్ పల్లి నుండి బాల పల్లి కుమ్మరి పెల్లి నుండి అయోధ్య ఎస్సీ కాలనీ జాఫర్ సామిల్ నుండి మోతే ఎస్సీ వాడ ధర్మారం ఎస్సీ కాలనీ అర్పపెల్లి నుండి కేనాల్ వరకు రంగా పేట నుండి రేచపల్లి రేచపల్లి నుండి కొత్తపల్లి తిమ్మాపూర్ ఎస్సీ కాలనీ నుండి లక్ష్మీపూర్ జాబితాపూర్ నుండి బీటీ రాజు పల్లి వరకు మంజూరయ్యాయని అభివృద్ధి పనులకు ఇసుక కొరత అని తన దృష్టికి వచ్చిందని జిల్లా కలెక్టర్ తో పాటు అధికార యంత్రంగానికి విషయాన్ని తెలపడం జరిగిందని ఇసుక కొరత లేకుండా చూస్తానన్నారు గ్రామాలలో అంబేద్కర్ సంఘానికి స్థలం ఉన్నట్లయితే నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు మార్క్ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తానన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని గెలిపించిన ప్రజలకు అభివృద్ధితో వారి రుణం తీర్చుకుంటానన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముస్కు ఎల్లా రెడ్డి దశరథ రెడ్డి బాల ముకుందం రవీందర్ రెడ్డి జైపాల్ రెడ్డి విక్రమ్ రమణ రెడ్డి కృష్ణ అంకం సతీష్ నరేష్ రాం శంకర్ ప్రవీణ్ రావు మోహన్ రెడ్డి వెంకటేష్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఉప సర్పంచ్ లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకుందాం

**– వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

హనుమకొండ, మార్చి 13(వుదయం జిల్లా ప్రతినిధి) : సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హోలీ పండుగ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హోలీ వండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హోలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒక




వేళ వెళ్ళాసి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు,వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని. హోలీ వండుగను సజావుగా జరుపుకొనేందుకు వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని,
ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# ఘనంగా కవయిత్రి మొల్లా 585 వ జయంతి వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి మార్చి 13(వుదయం ప్రతినిధి)మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఐబీ విశ్రాంతిభవన ఆవరణలో కుమ్మర ఆడపడుచు కవయిత్రి మొల్ల 585 వ జయంతి వేడుకలను గురువారం శాలివాహన సంఘం రాష్ట్ర నాయకులు సముద్రాల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మొల్లా చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు సంఘ నాయకులతోపాటు పార్టీ ల నాయకులు మాట్లాడుతూ 15వ. శతాబ్దంలో,కుమ్మర కులంలో, ఉద్భయించిన తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆత్కూరి మొల్లమాంబ అని అన్నారు 24 వేల శ్లోకాలతో,7 ఖండాలతో ఉన్న రామాయణాన్ని,871 శ్లోకాలతో,8 ఖండాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో సంక్షిప్తంగా, సరళ భాషలో రామాయణాన్ని రచించిన తొలి తెలుగు కవయిత్రి మన కుమ్మర్ల ఆడపడుచు అని గుర్తు చేశారు. స్త్రీలకి విద్య అవసరం లేదని,అక్షరాస్యత వైపు అడుగులు వేయవలసిన పని లేదని,మహిళలను పక్కన పెట్టిన, నాటి కాలంలో స్త్రీ కవిత్వం పై, సూద్ర కవిత్వం పూర్తిగా నిషేదం ఉన్న ఉన్న ఆ రోజులలో, సరస్వతీ తనయులుగా ఉన్న స్త్రీలు,సాహిత్యంలో ఏమాత్రం తక్కువ కాదని,ప్రకృతిని ఆరాధించి,సమాజాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరు సాహిత్య ప్రియులేనన్న సత్యాన్ని, అక్షర రూపం చేసింది మహనీయ మూర్తి మొల్ల అన్నారు.
స్పందించే హృదయం ఉంటే చాలు, సాహిత్యంలో స్త్రీలు కూడ తక్కువ




కాదని, నాటి కాలంలోనే తన కలంతో అందరికి సమాదానం చెప్పిన మహనీయురాలన్నారు. మండల కేంద్రంలో శాలివాహన సంఘం కమిటీ హాల్ నిర్మాణానికి స్థలంతో పాటు ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి,ఇరిగేషన్ శాఖ ఏఈ మేరుగు రవి, శాలివాహన సంఘం నాయకులు సందీప్, రాజశేఖర్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఆర్ ఎస్ ఇంటి పన్ను 100 శాతం పూర్తి చేయాలి



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల మున్సిపాలిటీలో ఎన్ఆర్ఐ ఇంటి పన్ను గురించి ఆకస్మిక తనిఖీ చేసి 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయవలసిందిగా కలెక్టర్ సూచించారు ఎవరైనా ఇంటి పన్ను కట్టని యెడల సామాను జప్తి చేయవలసిందిగా ట్రేడ్ లైసెన్సులు కట్టని వారి షాప్స్ చేయమని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ డి ఈ అభినవ్ తీపివో ప్రవీణ్ టిపిఎస్ రమ్య సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక మాధ్యమాల ద్వారా దూషిస్తూ అసత్య ప్రచారం..

**అసత్య ప్రచారం చేసిన కేసులో నిందితుడికి 500 రూపాయలు జరిమానా...**

జగిత్యాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన ఎరవేణి రమేష్ పై అదే గ్రామానికి చెందిన నిందితుడు ఎండి నజీర్ అనే వ్యక్తి సామాజిక మాధ్యమం ద్వారా రమేష్ పై తప్పుడు ప్రచారాలు చేస్తూ దూషిస్తూ అతడిని మానసిక క్షోభకు గురి చేసినందుకు నిందితుడు నజీర్ పై గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో అప్పటి ఎస్సై జీవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కోర్టుకు ఆధారాలు సమర్పించగా గురువారం న్యాయమూర్తి వినీల్ కుమార్ సెకండ్ అడిషనల్ (జె ఎఫ్ సి ఎం) నిందితుడికి 5000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు

# మూడోరోజు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష



మధిర,మార్చి 13(వుదయం ప్రతినిధి) మధిర కేంద్రం తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరసన దీక్షలు మూడవ రోజుకు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం ఈ ఎఫ్ నాయకులు పార్శపు ఏసుక మాదిగ దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి నిలుపుకోవాలని తక్షణమే ఉద్యోగ నియమకాలు నిలిపి మాదిగ మాది గొప్పతనాలకు సమన్యాయం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థుల పట్ల పోలీసుల వైఖరి ప్రభుత్వ వైఖరి చాలా దారుణమని కచ్చితంగా

మూల్యం చెల్లించుకోక తప్పదని కెసిఆర్ కు పట్టిన గతే ప్రభుత్వానికి పడుతుందని మాదిగల విద్యార్థుల నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని రాజకీయ పతనం తప్పదని తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి ఇచ్చిన మాట నిప్పుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు కనకపుడి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేకల రాజా మాదిగ, మండల అధికార ప్రతినిధి దోర్నాల అంజి ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మారపాక ఆశీర్వాదం మాదిగ వెంకన్న మాదిగ, గద్దల పుల్లయ్య మాదిగ పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో హోలీ పండుగ వేడుకలు.

**ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో రంగు చల్లుకున్న టీచర్, ఫిజియోథెరపిస్ట్ లు .**



యాదాద్రి భువనగిరి/ రాజపేట, మార్చి 13 వుదయం ప్రతినిధి: రాజాపేట మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో గురువారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో ప్రత్యేక ఉపాధ్యాయురాలు సంధ్యారాణి ఫిజియోథెరపిస్టు స్రవంతి లు హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాల పిల్లలు టీచర్ ఫిజియోథెరపిస్ట్ లపై రంగులు చల్లారు. మోదుగు పూలతో ప్రత్యేకంగా రంగులు తయారు చేశారు. పిల్లలకు హోలీ పండుగ శుభాకాంక్షలు వారు చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల ఎంఈఓ చందా రమేష్ సంతోషం వ్యక్తం చేసి వారికి మండలంలోని ఉపాధ్యాయులందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. సాంప్రదాయ రంగులతో హోలీ

# భరత్ విద్యాసంస్థల్లో ఘనంగా హోలీ సంబరాలు



మధిర,మార్చి13(వుదయం ప్రతినిధి) భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్ నందు విద్యార్థులు ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఒకరికి ఒకరు రంగులు పూసుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా హోలీ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి, హెడ్మాస్టర్స్ జిగ్గల కోటేశ్వరరావు టి ఉమా, ఐఐటి,డిన్ కటికల రవీందర్ రెడ్డి, బెల్లంకొండ స్రవంతి, ధనుష్య మేడం, ప్రశాంతి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలి



జన్నారం,మార్చ్ 13(వుదయం విలేకరి) రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయించాలని బీజేవైఎం మండల అధ్యక్షులు ముడుగు ప్రవీణ్ డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలన్నారు. అలాగే సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు.

# వివాహ రిసెప్షన్ కు హాజరైన మాజీ ఎంపీపీ వేములపల్లి.



ఖానాపురం మార్చి 13 వుదయం ప్రతినిధి. మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన తేజవత్ రవీందర్ పరిశిని దంపతుల కుమారుని వివాహ రిసెప్షన్ కు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు హాజరై నూతన వధూవరులు తేజవాత్ శ్రావణ్ కుమార్ మౌనిక దంపతులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవినేని వేనుకృష్ణ, వల్లేపు సోమయ్య, వల్లెపు శ్రీనివాసు, వంగ గణేష్, తేజావత్ బాలు, బానోత్ శ్రీను, తెజవత్ ఈర్య, బానోత్ ఈర్యా, అజ్మీరా శ్రీను, తేజవత్ శ్రీను తదితులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో అక్షరాభ్యాసం



లక్షెట్టిపేట, మార్చి 13 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని స్థానిక అంగన్వాడి సెంటర్ 6 లో కొత్తగా వస్తున్న పరమేష్ (3) సం" అబ్బాయికి గురువారం ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత అక్షరాభ్యాసం చేయించి ప్రీస్కూల్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ కోఆర్డినేటర్ రజిత, బ్లాక్ కోఆర్డినేటర్ లక్ష్మి, అంగన్వాడి టీచర్ శంకరమ్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు

# దుండగులను కఠినంగా శిక్షించాలి



జన్నారం,మార్చ్ 13(వుదయం విలేఖరి) జగిత్యాల జిల్లాలోని సారంగపూర్ మండలంలోని నగునూరులో అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘం జన్నారం మండల అధ్యక్షులు భరత్ కుమార్ కోరారు. అంబేద్కర్ విగ్రహంపై దాడిని నిరసిస్తూ అంబేద్కర్, తదితర సంఘాల ఆధ్వర్యంలో గురువారం జన్నారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.

# ఘనంగా ఉపాధ్యాయులు విద్యార్థులు ముందస్తుగా హోలీ సంబరాలు.

ఖానాపురం మార్చి 13 వుదయం ప్రతినిధి. మండలంలోని మంగళవారపేట, నాజీతండా, మనుబోతులగడ్డ గ్రామాలలోని పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులు ముందస్తుగా కలర్లు పూసుకొని ఘనంగా హోలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాటోతు జెతురంనాయక్ మాట్లాడుతూ శుక్రవారం ప్రభుత్వ సెలవు ఉన్నందున గురువారం సాయంత్రం విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు హోలీ సంబరాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.
కార్యక్రమంలో ఆయా పాఠశాల హెచ్ఎంలు భూక్య విజయ, వాంకుడోత్ వాగ్య, ఉపాధ్యాయ బృందం సూరయ్య, వీరన్న, గుడిపూడి పవన్ కుమార్, బిక్షపతి విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బకు ఉపాధి కూలీ నర్సమ్మ మృతి.

యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 13 వుదయం ప్రతినిధి: రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన ఉపాధి కూలీ బొల్లారం నర్సమ్మ (55) గురువారం సాయంత్రం మృతి చెందారు. ఎప్పటిలాగే భర్త ఎల్లయ్య నరసమ్మలు ఉపాధి కూలీ పని చేసేందుకు వెళ్లి ఇంటికి వచ్చిన నర్సమ్మ మంచినీళ్లు తాగి కుప్పకూలిపోయింది. ఆపస్మారక స్థితికి



చేరుకున్న నరసమ్మను హుటా హుటిన రాజపేట ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సదరు డాక్టర్ సూచనల మేరకు రాజపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నరసమ్మ మృతి చెందింది. నరసమ్మ ఎల్లయ్యల కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలుండగా దళిత కుటుంబానికి చెందిన వారు పేదరికంలో కొట్టుమిట్టాడుతూ పూర్తిగా కూలి పైనే ఆధారపడి జీవిస్తున్నారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి తక్షణమే సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.